## ముఖచిత్రం గురించి మూడు ముక్కలు

# సంక్రాంతి ముగ్గులు

గ్రహించినది : అతీత్.



సంక్రాంతి సమయములో పల్లెలలో మనకు అందమైన రంగవల్లులు (ముగ్గులు) దర్శనమివ్వడం సహజం. ఈ రంగవల్లులు అలంకారముకోసమే కాకుండా ఆరోగ్యరీత్యా ఎంతో ఉపయోగమును చేకూరుస్తాయి. పంటలను కోసి, ఇంటికి తెచ్చిన సందర్భములో సంక్రాంతి పండుగను జరుపుకుంటారు. పంటలను కోసివెయ్యడమువలన క్రిమి కీటకములు వాటి నివాసమును కోల్పోయి, చెల్లాచెదరవుతాయి. ఇదే సమయములో బంధుమిత్రుల సందర్శనములు కూడా సర్వసాధారణం. ఇంటి ముంగిట్లో కల్లాపి (ఆవు పేడను నీటిలో కలిపి) చల్లి క్రిమికీటకములను నిరోధించడం జరుగుతుంది. కాని ఆవు పేడ కుమ్మరి పురుగులను (పేడపురుగులను) ఆకర్షిస్తుంది, కావున వరిపిండిని చల్లటం వలన కుమ్మరి పురుగులను, ఇతర క్రిమికీటకములను కొంతవరకు నిరోధించడం జరుగుతుంది. కాని వరిపిండిని చల్లేబదులు, ఆకర్షణీయమైన, అందమైన ముగ్గులుగా తీర్చిదిద్దడం ఆనవాయితీ అయ్యింది. ఇది వరకు సిమ్మెంటు అరుగులు అరుదుగా ఉండేవి, ఎక్కువగా మట్టి అరుగులు ఉండేవి. సిమ్మెంటు నేలకు కల్లాపి జల్లడం అవసరం లేదు. సుద్దముక్కను ఉపయోగించి ముగ్గులు పెట్టడం సముచితము కాదు. వరి పిండి ఉపయోగించడమువలన, పరోక్షముగా క్రిమికీటకములను పోషించడం జరుగుతుంది. భూతదయ అనేది ఈ రంగవల్లులయొక్క ముఖ్య ఉద్దేశ్యము.

**- సుశ్రీ.**